

కామారెడ్డి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలు

నియోజకవర్గాల.. పునర్ విభజనపై చర్చ!

- డీలిమిటేషన్ ఉంటుందని రాజకీయ వర్గాల్లో ప్రచారం
- పునర్ విభజన జరిగితే జిల్లాలో మరో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు
- చివరగా 2008లో నియోజకవర్గాల విభజన
- నూతన జిల్లాల ఏర్పాటుతో ముక్కలుగా నియోజకవర్గాలు
- కొత్త నియోజకవర్గాల ఏర్పాటు కోసం ప్రధాన పార్టీ నేతల నిరీక్షణ
- ప్రస్తుతం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు

కామారెడ్డి, మార్చి 15(ఆంధ్రజ్యోతి): వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు నియోజకవర్గాల పునర్ విభజన జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లోనే కాకుండా అధికార వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. జిల్లాను యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారా లేదా భౌగోళికస్థితులను ఆధారంగా చేసుకుని విభజిస్తారా అనే అంశంపై చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్‌విభజన చేపడితే జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 6కు పెరుగుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కామారెడ్డి రెండు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల రూపురేఖలు కొంతమారి నాలుగు నియోజకవర్గాలుగా అవుతాయని భావిస్తున్నారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం ఉన్న నాలుగు నియోజకవర్గాల సంఖ్య పునర్ విభజనతో ఆరుకు చేరుతుందనే అంచనాల్లో రాజకీయ నేతలు ఉన్నారు.

చివరగా 2008లో పునర్ విభజన

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాగా ఉన్నప్పుడు 2008లో నియోజకవర్గాల పునర్ విభజన జరిగింది. అప్పుడు 9 నియోజకవర్గాలుగా ఏర్పడింది. అంతకు ముందు 8 నియోజకవర్గాల వారిగానే ఉండేది. ఆ విభజన సమయంలో ఉమ్మడి జిల్లా పరిధిలో నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలను విభజించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 9కి చేరింది. ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు ఉండేవి. మరోసారి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజన జరిగే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో కామారెడ్డి జిల్లాలో ఖచ్చితంగా రెండు కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడ వచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

మహిళా రిజర్వేషన్‌కు అవకాశం

జిల్లాలో ప్రస్తుతం కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రభుత్వాలు నియోజకవర్గాల పునర్ విభజన చేపడితే ఆరుకు పెరుగుతుందని ఆశావహులు భావిస్తున్నారు. దీనికి తోడు రాబోయే ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలుకానున్న నేపథ్యంలో రాజకీయాల్లో కొనసాగుతున్న మహిళ నాయకులతో పాటు కొందరు నాయకులు తమ కుటుంబ సభ్యులను రాజకీయాల్లో దింపేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు నాయకులు ఇప్పటి నుంచే నియోజవర్గాల పునర్ విభజన మహిళ రిజర్వేషన్‌ల గురించి లెక్కలు వేసుకుంటున్నారు. ఏమండలం ఎటుపోతోంది కొత్తగా ఏ నియోజకవర్గం ఏర్పడుతోంది. మహిళ జనాభా ఎక్కువగా ఉంది. మహిళలకు రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలు ఏవి అనే అంశాలపై అంచనా వేసుకుంటున్నారు. మహిళలకు ప్రస్తుతం రిజర్వేషన్‌లు స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితమయ్యాయి. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళ రిజర్వేషన్‌లు అమలయ్యే అవకాశాలు ఉండడంతో పలువురు మహిళల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే నియోజకవర్గాల పునర్ విభజన తర్వాతే ఏ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పునర్ విభజనపై ఆశలు

జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలు నియోజకవర్గాల పునర్ విభజనలో తమకు అవకాశం కలుగుతుందని ఆశతో ఉన్నారు. జిల్లాలో జుక్కల్ నియోజకవర్గం దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ఉంది. పునర్ విభజన సమయంలో రిజర్వేషన్‌లో మార్పు వస్తుందని ఆ ప్రాంత నేతలు భావి స్తున్నారు. జిల్లాలో ఓ నియోజకవర్గం ఎస్‌టీలకు రిజర్వ్ కావచ్చనే ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు రిటైర్డ్ అధికారులను కలిసి నియోజకవర్గాల పునర్ విభజన ఎలా జరుగుతుందని ఏ ప్రతిపాదికన విభజిస్తారు. రిజర్వేషన్ ఎలా ఉండబోతుందనే వివ రాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల్లో అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు ఆశావహులు ఉన్నారు. పునర్ విభజనకు సంబంధించిన ప్రక్రియ మొదలైతే ఆశావహుల సంఖ్య మరింత పెరుగవచ్చని భావి స్తున్నారు.

జిల్లాల ఏర్పాటుతో ముక్కలుగా నియోజకవర్గాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి కామారెడ్డి కొత్త జిల్లాను 22 మండలాలతో ఏర్పాటు చేశారు. అయితే కామారెడ్డి జిల్లా పరిధిలోకి కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో ఉన్నాయి. ఈ నియోజకవర్గాల పాలన మొత్తం జిల్లా అధికార యంత్రాంగం నుంచే కొనసాగుతోంది. అయితే బాన్సువాడ నియోజకవర్గం మాత్రం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో ఉంది. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంతో పాటు బీర్కూర్, బాన్సువాడ మండలాలు కామారెడ్డి జిల్లాలో ఉండగా వర్నీ, కోటగిరి, రుద్రూర్, చందూర్, మోస్రా మండలాలు నిజామాబాద్ పరిధిలో ఉన్నాయి. ఇలా బాన్సువాడ నియోజకవర్గం సగం కామారెడ్డి, మరో సగం నిజామాబాద్ జిల్లా పరిధిలోనే కొనసాగుతున్నాయి.

5 అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డు

- మెండోరా మండలంలో 11 గ్రామ పంచాయతీల్లో నిర్మాణం
- చెత్తను కాల్చేస్తున్న సిబ్బంది
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు



కంప్యూటర్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ఏఐతో విద్యార్థుల సామర్థ్యం పెంపు

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నిజాంసాగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకే ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతులు చదివే విద్యార్థులు సీ గ్రేడ్‌లో ఉన్న వారిని గుర్తించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయం తీసుకుంటూ ఏ గ్రేడ్ లోనికి తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు. ఈ కంప్యూటర్ శిక్షణ ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఉంటుందన్నారు. దీని ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారి రాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, లాల్‌సింగ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి గ్రామస్థుల సహకారం అవసరం

పాఠశాలల అభివృద్ధికి గ్రామ సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యాభ్యాసంలో విద్యార్థుల పాత్ర కూడా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు పాఠశాల నుంచి రాగానే ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. బంజపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పల్లెప్రకృతి నర్సరీలను పర్యవేక్షించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని పెట్టాలని ఆయన అన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి

పిట్లం: పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానాన్ని ఆయన పరిశీలించారు. ఐఎఫ్‌పీ ప్యానల్‌పై 'బాల్య వివాహాల అనర్థాలు' అన్న అంశంపై డిజిటల్ వాల్‌పై పోస్టర్ తయారు చేయించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని కృషి చేయాలని కోరారు. పాఠశాల పక్కనే గల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో తల్లిదండ్రులకు, చిన్నారులకు సరైన పౌష్టిక ఆహారం అందిస్తున్నార అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీడీపీవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. శనివారం జిల్లా పోలీ సు స్పెషల్ పార్టీ, ఎంటీ సెక్షన్, ఎస్కార్ట్, పీఎస్ఎస్, బీడీటీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది, అధికారులతో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసు ప్రాత కీలకమన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీసుశాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏఎస్పీ నరసింహారెడ్డి, సాయుధ దళ డీఎస్పీ యాకుబ్‌రెడ్డి, ఆర్ఐ సంతోష్, ఎస్‌బీ సీఐ తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా భరోసా కేంద్రం

లైంగిక దాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్, పరిహారం ఇప్పించేంత వరకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం భరోసా సెంటర్‌ను ఎస్పీ పరిశీలించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను హక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్ట్, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువచేయాలనే లక్ష్యంతో భరోసా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ తిరుపయ్య, భరోసా సెంటర్ ఎస్ఐ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బందితో ఎస్పీ రాజేష్ చంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైమ్ ఎగెనెస్ట్ ఉమెన్, ఎస్‌సీ, ఎస్‌టీ, పోక్సో, మర్డర్, రాబరీ కేసులలో శిక్షణ శాతం పెంచాలని, నిందితులకు శిక్షలు పడేలా సాక్షలను మోటివేషన్ చేయాలని తెలిపారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

సబ్ కలెక్టర్ కిరణ్మయి



వసతి గృహ విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

మద్నూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మారుమూల మండలం మద్నూరుపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేయడంతో పాటు పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిని సందర్శించి సమయపాలని పాటించని వైద్యులపై, శుభ్రత పాటించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆసుపత్రిని గాడిన పెట్టారు. అదేబాటలో శనివారం ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వార్డెన్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని టెన్త్ పరీక్షలు దగ్గర పడుతున్న దృష్ట్యా ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ ముజీబ్, ఎంఈవో రాములు, రెవెన్యూ సిబ్బంది రవి, ఆర్ఐ శంకర్ తదితరులు ఉన్నారు.

త్వరలో టీయూ సైన్స్ నూతన భవనం ప్రారంభం 5



- రూ. 18 కోట్లతో నిర్మాణ పనులు
- చివరి దశకు వచ్చిన పనులు



సాగుకు నిజాంసాగర్ నీటి విడుదల

ప్రధాన కాలువ ద్వారా పంటలకు నీరు విడుదలవుతున్న దృశ్యం

సాగుకు నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు కింద సాగు చేసిన వరి పైర్లకు 5వ విడత నీటిని శనివారం విడుదల చేశారు. ప్రధాన కాలువ వెంట ఒక్క వెయ్యి 213 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాలుగు విధాలుగా ప్రాజెక్టు నుంచి ఎనిమిది టీఎంసీల నీటిని విడుదల చేశారు. 1405 అడుగులకు గాను 1396.75 సామర్థ్యం కలిగి ఉంది. ప్రాజెక్టులో 8.22 టీఎంసీల నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు ఇన్‌చార్జి డిప్యూటీ ఈఈ సోలోమెన్ తెలిపారు. ఈ నీటిని పక్షం రోజుల పాటు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన కాలువ వెంట ఉన్న డిస్ట్రిబ్యూటరీ నుంచి విడుదల చేసుకునే నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

భానుడి భగభగ!

- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 10 గంటలకే తీవ్రమవుతున్న ఎండలు
- ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా మారుతున్న ప్రధాన రహదారులు

కామారెడ్డి టౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): నడి వేసవి మొదలవ్వక ముందే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటల వరకే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం 39 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇక ఏప్రిల్, మే నెలల్లో ఏ మేర తీవ్రత ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర సమయం ఉంటే గాని ప్రజలు బయటకు రావడానికి భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో ఎప్పుడు రద్దీగా ఉండే ప్రధాన రహదారులు, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, సిరిసిల్లా రోడ్డు, నిజాంసాగర్ రోడ్డు, సుభాష్‌రోడ్డు లాంటి తదితర ప్రాంతాలు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఏదైన పని మీద బయటకు వచ్చినా ప్రజలు గొడుగు, టోపి, తెల్లని గుడ్డ సహాయంతోనే వస్తున్నారు. వీధి వ్యాపారులు గొడుగు సహాయంతో, చెట్ల కింద సేదతీరుతూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఇంటి వద్ద ఉండే మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు కూలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో మార్కెట్‌లో కూలర్లకు డిమాండ్ పెరిగింది. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పలు పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వాతావరణంలో మార్పు

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలు ఉక్కబోతతో అల్లాడుతున్నారు. వారం క్రితం వరకు పగటివేళ ఎండకాసినా.. రాత్రి సమయంలో మాత్రం చలి గాలులు వీచాయి. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పు వచ్చింది. ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు దాహంతో ఇబ్బంది పడుతున్నారు. మండుటెండలు మొదలవడంతో నిరాశ్రయులు, కార్మికులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ పోలీసులు నానా యాతన పడుతున్నారు. వీరి కోసం పలు స్వచ్ఛంధ సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో వడగాలులు కూడా వీచే అవకాశాలున్నాయంటూ వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.



కామారెడ్డిలో ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన రోడ్డు

వడదెబ్బ లక్షణాలు.. ముందు జాగ్రత్త చర్యలు

వేసవిలో ఎక్కువ మంది వడదెబ్బ భారిన పడుతుంటారు. పిల్లల నుంచి పెద్దవారి వరకు వడదెబ్బ భారిన పడి ప్రాణాలను సైతం కోల్పోతుంటారు. వడదెబ్బ తగిలినప్పుడు తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరిగి తలనొప్పిరావడం, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, చర్మం ఎండిపోవడం, నీరసంగా ఉంటూ తడబడటం, శరీరం నీటి శాతం కోల్పోవడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంటగా రావడం, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి చేరడం లాంటివి ఉంటాయి అటువంటప్పుడు వడదెబ్బ తగిలినట్టు గుర్తించాలి. ఇలా వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి తరలించి దుస్తులు వదులుచేసి చల్లని గాలి తగిలేలా చేయాలి. శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి. ప్రాథమిక చికిత్సను చేసినా కొలుకోకపోతే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ప్రస్తుతం గత రెండు రోజుల నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమైయ్యాయి. పాఠశాల నుంచి వచ్చిన చిన్నారులు ఎండలో ఎక్కువగా ఆడుతుంటారు. ప్రస్తుతం సూర్యుడు కురుపిస్తున్న నిప్పుల నుంచి చిన్నారులను రక్షించడంతో పాటు వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో ఎక్కువగా చిన్నారులు డీహైడ్రేషన్‌కు గురిఅయి శరీరంలోని సోడియం, పొటాషియం, ఫ్లోరైడ్ లవణాలను కోల్పోతుంటారు. ఈ లవణాలు తగ్గకుండా ఉండడానికి పండ్ల రసాలు, మజ్జిగ లాంటివి తాగించాలి. బయట తయారు చేసే వాటికంటే ఇంట్లో తయారు చేసే వాటికే ప్రాధాన్యం ఎక్కువగా ఇవ్వాలి. పిల్లలు ఎండలో ఆడుకునే సమయంలో వడ దెబ్బకు గురవుతుంటారు. కాబట్టి వారిని సాధ్యమైనంత వరకు నీడలో ఆడుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వేడికి చెమట బయటకు వచ్చి చర్మవ్యాదులు చెమట పొక్కులు, ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

లింగాపూర్‌లో పంటల పరిశీలన



వాగు వద్ద రైతు ఏర్పాటు చేసుకున్న ఊట బావిని పరిశీలిస్తున్న ఏవో

నవీపేట,మార్చి15(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాపూర్, శాఖాపూర్‌లలో పంటలను శనివారం మండల వ్యవసాయశాఖ అధికారి నవీన్ కుమార్ పరిశీలించారు. శనివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో "పంటలకు నీరు ఇవ్వండి" సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతు ఆవేదన అనే వార్తకు అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ ఆయా గ్రామాలలో వరిపంటను పరిశీలించారు. లింగాపూర్ వాగులో నీరు లేకపోవడంతో పొట్టదశలో ఉన్న వరి పంటలకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దీనికి నివారణగా పక్కన ఉన్న రైతులకు చెందిన బోర్ల నుండి నీరు తీసుకోవాలని, వాగు పక్కనే ఊట బావిని ఏర్పాటు చేసుకోవాలని ఏవో రైతు కోరే నారాయణకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వసంత్, పలువురు స్థానిక రైతులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

మోస్రా,మార్చి15(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి ఉచిత అనాథ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులను శనివారం నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహసభ మహిళ విభాగం ఆధ్వర్యంలో అందజేశారు. పోల విఠల్ రావు సహకారంతో రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులను అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, హోలీ పండుగ పురస్కరించుకుని ఈ సరుకులను ఆశ్రమ నిర్వాహకులు మోహన్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బిజిగం చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోల దివ్య, కోశాధికారి గోరంటి వసుధ(జ్యోతి), కుసుమ, చింతవార్ రాధిక, ప్రముఖ గైనకాలాజిస్టు శాంతిశ్రీ, వాసవి క్లబ్ గవర్నర్ గట్టు మహరాణి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం గోదాములపై దాడులు


రేషన్ బియ్యం పట్టివేత దృశ్యం

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): బోధన్‌లో వివిధ ప్రాంతాలలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి మూడు గోదాముల్లో నిల్వ ఉంచిన 8టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. శనివారం దాడులు నిర్వహించి బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద పేదలకు సరఫరా చేయాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిపై పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 8టన్నుల పీడీఎస్ బియ్యం పట్టుకున్నామని, వీటి విలువ రూ.2లక్షలకు పైగా ఉంటుందన్నారు. పీడీఎస్ బియ్యం సరఫరా చేసే నిర్వాహకులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదుచేసి విచారణ నిమిత్తం బోధన్ పోలీసులకు అప్పగించామన్నారు.ఈకార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఎస్ఐ చిరంజీవి,పోలీసు సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ పోలీసులు తదితరులున్నారు.

అంబంలో అఖండ హరినామ సప్తాహ

కోటగిరి,మార్చి15(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలంలోని అంబం గ్రామంలో దక్షిణ ముఖి హనుమాన్ మందిరంలో శనివారం అఖండ హరినామ సప్తాహ ప్రారంభమైంది. వారం రోజుల పాటు సప్తాహ కార్యక్రమం కొనసాగుతుందని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. భజనలు, కీర్తనలు, ప్రవచనాలతో పాటు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

ఏర్గట్లలో తైబజార్ వేలం

ఏర్గట్ల,మార్చి15(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన తైబజార్ పశువుల సంత 2025-26 గాను ఈ నెల 20నఉదయం 10గంటలకు వేలం వేయడానికి ఆహ్వాని స్తున్నట్లు జీపీ కార్యదర్శి జాకీర్‌హుస్సేన్ ఓప్రకటనలో తెలిపారు.దీని కోసం మేకలు పశువుల సంతకై పది వేలు అలాగే కూరగాయల మార్కెట్‌కి పదివేలుడిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి:టీపీసీసీ


మాట్లాడుతున్న టీపీసీసీఅధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్

కమ్మర్‌పల్లి, మార్చి 15: (ఆంధ్రజ్యోతి) గతవారం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకవచనంతో సంబోధిస్తూ అసెంబ్లీ నీసొంతం కాదని వ్యాఖ్యానిస్తూ గౌరవ స్పీకర్ స్థానాన్ని అగౌరవ పర్చిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ డిమాండ్‌చేశారు. శనివారం కమ్మర్‌పల్లి మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. బహుజనుడు స్పీకర్ స్థానంలో ఉన్నాడని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అనుచితంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.ఈసమావేశంలో కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలెపు నర్సయ్య, జిల్లా నాయకులుపడిగెల ప్రవీన్, తక్కూరి దేవేందర్, రేవతి గంగాధర్, ప్రసాద్, గణేష్ గౌడ్, సుంకెట శ్రీనివాస్, నల్ల గణేష్ గుప్త, అజాహరోద్దీన్, పాల్గొన్నారు.

మున్నూరుకాపు బాజన్నగైని నూతన కమిటీ ఎన్నిక

ఆర్మూర్‌టౌన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హుస్నాబాద్ గల్లీలో మున్నూరుకాపు బాజన్నగైని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పుప్పాల గిరి, సంఘ ప్రతినిధులుగా పాలభాస్కర్, బోడమీది సురేష్, ఆకుల గంగారాం, లక్కుల రాజేష్, అలాగే సర్వసమాజ్ ప్రజాఐక్యసమితి సభ్యునిగా కలిగోట భూమేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో బాజన్నగైని మాజీ అధ్యక్షుడు దోమకొండ రాజు, సదాక్ మోహన్, కుకునూర్ లింగన్న, కలిగోట గంగాధర్, ఆకుల శ్రీనివాస్, బోడమీది బాజన్న, గంగులి, బాల్‌కిషన్, భాస్కర్, నరేందర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పఠన సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్


ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతున్న డీఈవో

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ విద్య(ఏఐ)ను ప్రవేశపెట్టిందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ మధుమలాంచ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్‌ను మండల విద్యాశాఖ అధికారి నాగయ్యతో కలిసి ప్రారంభించారు. బోధన్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 197మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు. ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ విద్యను అందించేందుకు ఎంపిక చేసి పాఠశాలలో 10కంప్యూటర్లను సిద్ధం చేశామన్నారు. పాఠశాలలోని కంప్యూటర్‌లను హెడ్ ఫోన్, ఇంటర్నెట్ సదుపాయలతో పాటు ఇతర అవసరమైన ఎలక్ట్రికల్ పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్య ఆధారిత శిక్షణ అందించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆరిఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, సాయి కిరణ్, ఉపాధ్యాయులు ప్రీతి, శివతేజ, సాగర్, శ్రీకాంత్, సీఆర్పీలు విజయ్ పాల్గొన్నారు.

ముప్కాల్: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశా లల్లో విప్లవత్మకమైన మార్పు శ్రీకారం చుట్టిందని మండల విద్యాధికారి బ ట్టు రాజేశ్వర్ తెలిపారు. కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో ఏఐ ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్‌కు ఉపయోగించుకొని పాఠశాల విద్యశాఖ నిర్ణ యించింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రాజేం దర్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ కుబీర్ శ్రీనివాస్, విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: ఎఫ్ఎల్ఎన్ ఏఎక్స్‌ఎల్ లెర్నింగ్‌లో భాగంగా శనివారం వేల్పూర్ మండలంలోని పడిగెల, మోతె ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్ కృష్ణవేణి, సరోజినిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామాభివృద్ధి కమి టీ సభ్యులు జక్కుల రాజేశ్వర్, పాక్‌పట్ల గంగారెడ్డి, సాయన్న, మాడవేడి గంగా కిషన్, రాములు, ఉపాధ్యాయులు శంకర్, రాకేష్, నాగరాజు, ప్రవీన్, అజయ్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో శనివారం కంప్యూటర్ ల్యాబ్‌లను ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యబోధన జరుగుతుందని, ఇందులో తెలుగు, ఇంగ్లీష్, గణిత సబ్జెక్టుల్లో విద్యార్థులు స్వతహగా నేర్చుకుం టూ ముందుకు వెళ్లే విధంగా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం డెవలప్ చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ గంగజ మున, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎంజంగం విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:ఆర్మూర్ మండలం మంథని, పెర్కిట్, మచ్చర్ల, కోమన్ పల్లి, సుర్బిర్యాల్,అంకాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) ఏఐ ఆధారిత బోధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజగంగారాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ ఆధారిత బోధనను నేర్పించడానికి మండలంలో ఐదు పాఠశాలలను ఎంపిక చేశా రన్నారు. ఏఐఆధారిత బోధన విధానం ద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థులకు భాష, గణితం సబ్జెక్టుల్లో సామర్థ్యాల మీద పూర్తిగా అవగా హన కల్పించేందుకు కంప్యూటర్ ఆధారిత విద్య ఉపయోగపడుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఆలూర్‌ఎంఈవో నరేందర్, హెచ్ఎంలులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాప్రమాణాలు పెచలన్న ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధారిత డిజిటల్ బోధనలు సదుపాయాలు కల్పించిందని విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ మేధాశక్తిని పెంపొందించుకోవాలని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు గిరిధర్, రాజన్న, వీడీసీ అధ్యక్షుడు సోమ దశరథ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, సుమలత, శిరీషా దేవన్న, కిషన్, రంగాచారి, సీఆర్పీ రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: ఏఐ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిని మెరుగుపర్చేందుకు సహాయపడుతుందని డొంకేశ్వర్ ఎంఈవో రామకృష్ణ అన్నారు. డొంకేశ్వర్ మండలంలోని నూత్‌పల్లి ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో హెచ్ఎం సురేఖ, సాయిరెడ్డి,పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఎస్ఎల్ఎన్ ఆర్టీఫియల్ ల్యాబ్‌ను ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని పాఠశాల ఎస్ఎల్ఎన్ ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌కు ఎంపికైందని ఎంఈవో తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ల్యాబ్‌లో ప్రతిరోజు కంప్యూటర్ సేవలను వినియోగించుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోప్రాథమిక పాఠశాల హెచ్ఎం కిరణ్,ఉదయ్,చందర్,పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేను సస్పెండ్ చేయడం సరికాదు


నవీపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బోధన్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సభ నుంచి బహిష్కరిస్తారా, ఓర్పు లేని వారు మార్పు ఎలా తెస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నక్కలింగారెడ్డి, బెంజరి గంగారాం, రవి శంకర్‌గౌడ్, శంకర్‌గౌడ్, ప్రవీణ్ నాయక్, ఎన్ఆర్ఐ హైమద్, సాగర్, నసీర్ పటేల్, సాయిలు, ఎండీ ఇంతియాజ్ పటేల్, సుధాకర్, హసీం తదితరులున్నారు.

నవీపేట: ఇటీవల శాసనభలో మాజీమంత్రి, శాసన సభ్యులు జగదీష్‌రెడ్డిని అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. స్థానిక శివాజీ చౌక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, తెడ్డు పోశెట్టి, సూరిబాబు, లోకం నర్సయ్య, రమేష్, మల్లేష్, గైని సతీష్, స్వామి, అప్సర్ తదితరులున్నారు.

రెంజల్: మండలంలోని సాటాపూర్ గ్రామ చౌరస్తాలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ తెలంగాణ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గు చేటని అన్నారు. ప్రజల తరపున గళం విప్పితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల పక్షాన కొట్లాడితే అసెంబ్లీ నుంచి తరిమేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్, రాందాస్, ప్రవీణ్, రాము, ఫెరోజ్, వినోద్ పాల్గొన్నారు.

ఎడపల్లి: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుండి మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌కు నిరసనగా శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని సాటాపూర్ గేటు వద్ద బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు దేరడి శ్రీరాం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదని వారు అన్నారు. ఇందుకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేసి ధర్నా నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఇస్తారి, రవీందర్ గౌడ్, తాడెం ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాంమందిర్ పాఠశాలలో సమాచార హక్కు చట్టంపై న్యాయవాది గరడి ఆనంద్ శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు కావల్సిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఈ చట్టం దోహదపడుతుందని, అవినీతి అంతమొందించాలంటే సమాచార చట్టంతో సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశా హెచ్ఎం జి.గంగాధర్, ఉపాధ్యాయులు చంద్రకాంత్, మనోహర్, సురేందర్, నగేష్, సురేష్, రాజమణి, చిన్నయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

చుక్కాపూర్ ఆలయ హుండీ లెక్కింపు

మాచారెడ్డి,మార్చి 15(ఆంధ్రజ్యోతి):చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండిని దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ విజయరామారావు ఆధ్వర్యంలో శనివారం లెక్కించారు. ఇందులో మొత్తం రూ.2,12,281లు రాగా నోట్లు రూ.188 505,కాయిన్స్ రూ. 24,299 వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్‌రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక, క్రమశిక్షణ విజయానికి సోపానాలు

సదాశివనగర్,మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రణాళిక,ఖచ్చితత్వం, క్రమశిక్షణ విజయానికి సోపానాలని ఎంపీడీఓ సంతోష్‌కుమార్ అన్నారు.శనివారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జిఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కెరియర్ గైడెన్స్‌పై అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సభ్యులు దయానంద్, కృష్ణకర్, రాజకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, ఉపాధ్యాయబృందం, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తలమడ్లలో రైతుపొలం బాట

రాజంపేట,మార్చి 15(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో రైతుపోలం బాట కార్యక్రమం నిర్వహించినట్లు డీఈఈ కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ప్రమాదాల భారినపడ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను,విద్యుత్ పొదుపు కెపాసిటర్లు అమర్చడం వల్ల లాభాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ, ఎల్ఎం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టమనడం సరికాదు

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టమనడం సరికాదని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులు శనివారం బోధన్ సబ్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నిజాంషుగర్స్ కార్మికులకు ఆచన్‌పల్లి, పాండు తర్పా, నిజామాబాద్ రోడ్డుకు ప్లాట్లను ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, కుమార స్వామి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ప్రధాన కాలువలో పడి ఒకరి గల్లంతు

● గల్లంతయిన యువకుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు

బాన్సువాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని జక్కలదాని తండా గ్రామ శివారులో గల నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి దగ్గర ఉదయం 11.30 నిమిషాలకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన బాన్సువాడ మండలం హనుమాజీపేట్ గ్రామపంచాయ తీలోని సంగ్రామ్ నాయక్ తండాకు చెందిన ఇద్దరు యువకులు సిద్దు (17), రాజు (19) ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడ్డారు. అటుగా వెళుతున్న ఉపాధిహమీ కూలీలు రాజును కాపాడారు. బోడ సిద్దు గల్లంతయ్యాడని స్థానికులు తెలిపారు. సిద్దు కొరకు పోలీసులు రెవెన్యూ అధికారులు కుటుంబ సభ్యులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు.

ఫైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

వేల్పూర్, మార్చి15(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఫైలేరియా వ్యాధి లక్షణాలు రావడం జరుగుతుందని ఆవ్యాధి సోకకుండా జాగ్రత్త పడాలని వేల్పూర్ పీ హెచ్‌సీ వైద్యులు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వేల్పూర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఫైలేరియా వ్యాధి, రోగనివారణ, ఆరోగ్య సూచనలతో కూడిన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫైలేరియా వ్యాధి కారణమైన ఈ దోమ సాయం త్రం పూట విజృంభిస్తోందని, తద్వారా మనుషులపై ప్రభావంతో బోదకాలు, మోకాళ్ల నొప్పులు, మోకాళ్ల వాపులు, దురదలు, చర్మంపై ప్రభావం చూపు తో రోగలు విషమించడం జరుగుతుందన్నారు. రాత్రి 7, 8గంటల తర్వాత శరీరంలో రక్తం చల్లబడి ఉంటుందని, కూలెక్స్ దోమ గుర్తించేందుకు ఆరోగ్య కేంద్రం ద్వారా ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఫైలేరియా పరీక్షలు నిర్వహిస్తు న్నామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సమంత, రాధిక, ఆశావర్కర్‌లు ఇందిరా, శారద, వీణ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలి

భీమ్‌గల్, మార్చి15(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా విశ్వావిద్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో నిరసన తెలిపిన బీఆర్ఎస్‌విపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు రెహమన్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి నియాకులమననే ముసుగులో కొంత మంది సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా దురుద్దేశంతో సోషల్ మీడియా లో మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో ప్రవర్తించడం దారుణమ న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు డానిష్, ఈశ్వర్, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో చెత్తను వేయరాదు

ఆర్మూర్‌టౌన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు డ్రైనేజీలలో చెత్తను పారవేయరాదని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. శనివారం పట్టణంలోని సానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ మిషన్ భగీర థనీళ్లు వస్తున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత గురించి మున్సిపల్ జవాన్‌లకు వివరించారు. ఆయన వెంట మున్సిపల్ సానిటరి ఇన్‌స్పెక్టార్ గజానంద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కొత్తవారికి అవకాశం కల్పించాలి

కమ్మర్‌పల్లి,మార్చి 15:(ఆంధ్రజ్యోతి)ఉపాధి హామీపథకంలో నూతనంగా చేరదలిచిన వారికి జాబ్‌కార్డులు అందించి పనులకు వచ్చేలాచే యాలన కమ్మర్‌పల్లి ఎంపీడీవో అన్నారు.శనివారం కమ్మర్‌పల్లి మండలకేంద్రం శివారులో కొనసాగుతున్న ఉపాధిహామీపథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తగా జాబ్ కార్డులు కావాలనుకున్నవారు మండలపరిషత్ కార్యాలయంలో ని ఈజీఎస్ కార్యాలయంలో సంబంధిత అధికారులను ఆధార్‌కార్డులతో నేరుగా కలవాలని సూచించారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, మార్చి15(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలను శనివారం భక్తులు, గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి కొండపైకి చేరుకొని స్వామివారి పల్లకీని భక్తులు కొండచుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో భక్తులు కోసం అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, బ్రహ్మణ్‌పల్లి సింగిల్‌విండో చైర్మన్ కాట్‌పల్లి నర్సారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధం చదివి ఉత్తీర్ణత సాధించాలి



కుకునూర్‌లో ఫేర్వేల్ పార్టీలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు వైద్యులు

వేల్పూర్, మార్చి15(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న పదోతరగతి పరీక్షలలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి మార్కులు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు హరిచరణ్ సూచించారు. శనివారం వేల్పూర్ మండలం కుకునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ ఇచ్చారు.ఈ సందర్భంగా హెచ్ఎం హరిచరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉల్లాసంగా మంచి ప్రణాళిక బద్ధంగా ఇష్టపడి చదువుతూ గ్రేడ్‌లతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పఠాని గంగాధర్, రవీందర్, మల్కన్న, శ్రీధర్‌రావు, నాగరాజు, అశోక్, చరణ్‌దాస్, సురేష్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి


కాన్షీరాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ముప్కాల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని డీఎస్పీ మార్గదాత కాన్షీరాం 91వ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం బాల్కొండలోని అంబేద్కర్ విగ్రహానికి, కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా నాయకులు మురళీ, రంజిత్,సాయి, క్రాంతి,కిరణ,ప్రవీన్, అనిల్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో కాన్షీరాం 91వ జయంతిని డీఎస్పీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్, డీఎస్పీ నాయకులు భూ మన్న, రవి, దిలిప్, వెంగల్‌రావు, గంగసాయిలు, నవీన్, కిరణ్ రాజు, అజిత్ పాల్గొన్నారు.

17, 18న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

నవీపేట,మార్చి15(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల డిమాండ్ల సాధనకు ఈ నెల 17, 18తేదీలలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డిచ్‌పల్లి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు శివరాజవ్వ కోరారు. తమ డిమాండ్ల సాధనకు పాత కలెక్టరేట్ కార్యాలయం ముందుర వంటవార్పుతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, మాధవి, గోదావరి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని విద్యావికాస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్, సిగ్నల్ నిబంధనలను పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనాలు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావికాస్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు, ట్రాఫిక్ సిబ్బంది,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

చిన్నాపూర్‌లో యువకుడి మృతి

మాక్లూర్,మార్చి15(ఆంధ్రజ్యోతి):మండలంలో చిన్నాపూర్ గ్రామానికి చెందిన గోగుల సాయిలు (30) అనే వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడు సాయిలు శుక్రవారం హోలీ పండుగ అనంతరం స్నేహితులతో కలిసి చిన్నాపూర్‌లోని గాజులకుంట చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి గల్లంతయ్యాడు. చెరువు లో గాలించగా శనివారం ఉదయం మృతదేహం లభ్యమైంది. మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి మృతుని భార్యగంగు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మొరం టిప్పర్ పట్టివేత

బోధన్‌రూరల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నామని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. మొరం టిప్పర్ యజమానిపై కేసునమోదు చేశామన్నారు. అక్రమంగా మొరం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న వారు నియమ, నిబంధనలతో మాత్రమే మొరం తరలించాలన్నారు. అక్రమ మొరం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాల బలోపేతానికి తల్లిదండ్రుల సహకారం అవసరం

ముప్కాల్, మార్చి15(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విద్యార్థుల చదువు బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రుల బాగస్వామ్యమం అవసరమని ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. పిల్లలు విద్యపరమైన పురోగతి, హాజరు, పిల్లల ప్రవర్తన, చదువుల మూల్యంకం, ఇతర అంశాలపై తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు రామస్వామి, శ్రీనివాస్, ఉన్నత పాఠశాల హెచ్ఎం కుబీర్‌శ్రీనివాస్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వీడీసీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట్‌లో సీసీరోడ్డు పనుల ప్రారంభం

వేల్పూర్, మార్చి15(ఆంధ్రజ్యోతి):మండలం రామన్నపేట్ గ్రా మంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, గ్రామ కార్య దర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిన్నయ్య, దామోదర్‌గౌడ్, రమణ, మల్లేష్, మల్లయ్య, శోభన్‌రెడ్డి, తెడ్డు భూమేశ్వర్, సుమన్, లింబారెడ్డి, శ్రీని వాస్‌గౌడ్, హరిష్, సురేష్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కోటగిరి,మార్చి15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పోచీరాం హెచ్చరించారు. పొతంగల్ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరవధిక దీక్షలు శనివారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదవరావు, సాయిలు, సంగయ్య, లాలయ్య, పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ డిస్కౌంట్ అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి15(ఆంధ్రజ్యోతి):ఈనెల 31వరకుఎల్ఆర్ఎస్ 25శాతం డిస్కౌంట్ అవకాశాన్ని ప్రతీఒక్క దరఖాస్తుదారుడు వినియోగిం చుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఆంజనేయులు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపాడ్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం


పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

మెండోర, మార్చి15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోచంపాడ్ బాలుర గురుకుల పాఠశాలలో 2004-05సంవత్సరం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వారు పాఠశాలలో గడిచిన మధుర క్షణాలను గుర్తు చేసుకొని సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తు దోహదపడే విషయాలు తెలిపారు. పూర్వవిద్యార్థులు ఆటపాటలతో సందడి చేసి పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు ప్రాంతీశ్, శ్రీకాంత్, లక్ష్మీపతి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బానోద్ సుమన్,పాల్గొన్నారు.

ఫటా..ఫట్...

జాప్యం లేకుండా భూముల రిజిస్ట్రేషన్లు

● శ్రీనివాస్‌రావు, తహసీల్దార్, నాగిరెడ్డిపేట



నాగిరెడ్డిపేట మండలంలో భూముల రిజిస్ట్రేషన్ల కోసం రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నట్లు నాగిరెడ్డిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు గురువారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జనవరి మాసం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మండలంలో భూముల రిజిస్ట్రేషన్లు ఎన్ని చేశారు?

తహసీల్దార్ : జనవరి 2వ తేది నుంచి మార్చి 13వ తేది వరకు ఇప్పటి వరకు మండలంలో వివిధ గ్రామాల రైతులు భూముల రిజిస్ట్రేషన్ల కోసం 262 మంది రైతులు స్లాట్ బుకింగ్ చేసుకోగా అందులో 259 రిజిస్ట్రేషన్లు చేశాం. ఐదు పెండింగ్‌లో ఉన్నాయి. వారసత్వం 26, నాలాలు 4 చేశాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని ప్రభుత్వ చౌక ధరల దుకాణాలున్నాయి? మండలంలో తెల్ల రేషన్ కార్డుల సంఖ్య ఎంత?

తహసీల్దార్ : మండలంలో 22 రేషన్ షాపులున్నాయి. మండలంలో 8227 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతినెల 19,343 క్వింటాళ్ళ బియ్యం అలాట్మెంట్ అవుతుంది.

ఆంధ్రజ్యోతి: ప్రజా పాలన గ్రామసభల ద్వారా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులెన్ని? వాటిని ఆన్‌లైన్ పూర్తి చేశారా?

తహసీల్దార్ : ప్రజా పాలన గ్రామసభల ద్వారా రేషన్ కార్డుల కోసం మండలంలో 2055 దరఖాస్తులు వచ్చాయి. అందులో కొత్త రేషన్ కార్డుల కోసం 853, రేషన్ కార్డులో పేర్లు నమోదు కోసం 573, రేషన్ కార్డుల విభజన కోసం 630 దరఖాస్తులు వచ్చాయి. వాటన్నింటినీ ఆన్‌లైన్ చేశాం.

ఆంధ్రజ్యోతి: కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేయని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందా?

తహసీల్దార్ : కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేయని వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

● (నాగిరెడ్డిపేట, ఆంధ్రజ్యోతి)

గురుగ్రంథ్‌ల ఊరేగింపు

● ఆకట్టుకున్న కత్తి, కర్ర విన్యాసాలు ● భజనలతో శోభాయాత్ర



కత్తి విన్యాసాలు చేస్తున్న సిక్కులు

నిజామాబాద్ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గురుద్వారా ప్రబంధ కమిటీ ఆధ్వర్యంలో గురుగ్రంథ్‌ల శోభాయాత్ర ఘనంగా సాగింది. శనివారం గురుగ్రంథ్‌లను సిక్కు గురువులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు ప్రారంభించారు. గురుద్వారా నుంచి బయలుదేరి ఊరేగింపు బ్రహ్మపురి, బోయిగల్లి, వర్ని చౌరస్తా, సాయినగర్ మీదుగా ఇంద్రాపూర్ కాలనీ గురుద్వారా వరకు సాగింది. శోభాయాత్ర దారి పొడవున సిక్కు గురువులు గురుగ్రంథ్‌లను పఠనం చేయగా మహిళలు భజనలు చేశారు. యువకులు గురుగ్రంథ్‌ల ముందు కత్తి, కర్ర విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఇంద్రపూర్ కాలనీలోని గురుద్వారా గురుగ్రంథ్‌లను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్రపూర్ కాలనీ నుంచి శోభాయాత్రగా గాజుల్‌పేట్‌లోని గురుద్వారా వరకు ఊరేగించి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా ప్రబంధ కమిటీ ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మెండోరాలో మల్లన్న జాతర



జాతరకు ముస్తాబైన మల్లన్న ఆలయం

మెండోర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మల్లన్నస్వామికి పల్లకీ సేవను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. జాతర ఉత్సవాలు ఐదు రోజుల పాటు కొనసాగుతాయని యాదవ సంఘ సభ్యులు తెలిపారు. శనివారం మల్లన్నస్వామి గంగాస్నానం కోసం గోదావరి గంగకు వెళ్లి రాత్రి గ్రామ వీధుల గుండా మల్లన్న గుట్ట దేవస్థానానికి గుట్టమీదకి శ్రీ మల్లన్న స్వామిని తీసుకువెళ్లి స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలతో మల్లన్న గుట్టకు చేరుకుంటారు. సోమవారం సాయంత్రం రథోత్సవం, మంగళవారం మల్లన్న దేవస్థానం జాగారం, బుధవారం ఉదయం అగ్నిగుండం, నాగవెల్లి నిర్వహించి అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం గుట్టమీద నుంచి మల్లన్నస్వామి గ్రామంలో ఊరేగించి గ్రామంలో ఉన్న మల్లన్నగుడిలో స్వామిని ఉంచడం జరుగుతుందని గ్రామ యాదవ సంఘం సభ్యులు తెలిపారు.

తెలంగాణ యూనివర్సిటీకి

ఈశ్వరీబాయి పేరు పెట్టాలి

ఖిల్లా, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీకి పోరాట యోధురాలు జే.ఈశ్వరీబాయి పేరుపెట్టి ఈశ్వరీబాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా మార్చాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరి ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. తెలంగాణా తొలిదశ ఉద్యమకారురాలు జే.ఈశ్వరీబాయి గొప్పతనాన్ని గుర్తించి ఈశ్వరీబాయి పెరు పెట్టాలనే ప్రతిపాదన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తెలంగాణా ప్రజా సమితి వైస్ ప్రెసిడెంట్‌గా తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్న నిఖార్సైన ఉద్యమకారురాలైన ఈశ్వరీబాయి పేరుపెట్టి విశ్వవిద్యాలయం పేరు మార్చలన్నారు. ఆమె తెలంగాణ తొలిదశ ఉద్యమంలో చెన్నారెడ్డి తర్వాత రెండో స్థానంలో ఉన్న నాయకురాలు, తెలంగాణా కోసం జైలు పాలైన మొట్టమొదటి మహిళ నాయకురాలని గుర్తు చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి పేరు మార్చుతూ ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుక కిషన్, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు గంటసదానందం, సీనియర్ దళిత నాయకులు సిద్ధిరాములు, మాదిగ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కర భూమన్న, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టిటి మోహన్‌రావ్ పాల్గొన్నారు.



కాన్షీరాం చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న వక్తలు



టీయూలో సైన్స్ భవనం వరకు వేసిన రోడ్డు



ప్రారంభోత్సవానికి ముస్తాబైన సైన్స్ భవనం

త్వరలో టీయూ సైన్స్ నూతన భవనం ప్రారంభం



రంగులు వేస్తున్న సిబ్బంది

● చివరి దశకు వచ్చిన పనులు

డిచ్‌పల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో రూ.18కోట్లు నిధులతో నిర్మిస్తున్న సైన్స్ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. 2023లో ప్రారంభమైన భవన నిర్మాణ పనులు కొన్నేళ్లు నత్తనడకన సాగాయి. గత 4 నెలల క్రితమే వీసీగా వచ్చిన యాదగిరి రావు భవన నిర్మాణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధుల మంజూరు త్వరితగతిన చేయించడంతో ఎట్టకేలకు భవనం పూర్తి కావొచ్చింది. భవనంలో ప్రస్తుతం టైల్స్ పరచడం వంటి పనులు కొనసాగుతున్నాయి. ఈ సైన్స్ భవన నిర్మాణ ప్రారంభంతో ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపై భారం తగ్గనుంది. గత 11ఏళ్లుగా ఇబ్బందులు పడ్డ విద్యార్థులు ఈ నూతన భవనం తో వసతులు పెరగనుండటంతో వారు సంతృప్తి చెందనున్నారు. ఈ భవన నిర్మాణంలో నూతనంగా అందులో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక సదుపాయలు ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక డీజైన్‌లతో అందంగా ముస్తాబు చేస్తున్నారు.

త్వరలో సైన్స్ భవనం ప్రారంభిస్తాం

● టీయూ వీసీ యాదగిరిరావు



తెలంగాణ యూనివర్సిటీలో నిర్మిస్తున్న సైన్స్ భవన నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. మరో నెల రోజుల్లో పనులు పూర్తిస్థాయిలో కానున్నాయి. అందుకు తగ్గట్టుగా పనులు శరవేగంగా సాగేందుకు చర్యలు చేపట్టాం. లిఫ్ట్ పనులు త్వరలోనే ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చాము.

అలంకారప్రాయంగా డంపింగ్ యార్డు

● మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో నిర్మాణం ● చెత్తను కాల్చేస్తున్న సిబ్బంది ● నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు

మెండోర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యంతో పాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజాధనం వృథాగా మారింది. గ్రామ పంచాయతీ పారిశుధ్యం, సిబ్బంది తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి కంపోస్టు ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అమలు కావడం లేదు. నిధులు లేక పారిశుధ్యం కార్మికుల కొరతతో లక్ష్యం నెరవేరడంలేదు. ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ.2.50లక్షలు ఖర్చు చేశారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లోపంతో ఈ పథకం నీరుగారిపోయింది. సేంద్రీయ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.

పర్యవేక్షణ ఎక్కడా..!?

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకాన్ని తీసుకువచ్చింది ఈ పథకం కింద తడిపొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలి. ఎరువును వేయడంతో పాటు హరితహారం మొక్కలను రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని సమకూర్చుకోవాలి. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరు గారుతుంది. చెత్తసేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువు తయారు చేసే కార్యక్రమాన్ని చేట్టడం లేదు. డంపింగ్ యార్డుల వద్ద చెత్త కాల్చివేతతో పొగ దుర్వాసన వస్తుంది. మెండోర శ్మశాన వాటిక వద్ద అధిక మొత్తంలో వేయడంతో అంత్యక్రియలకు వచ్చే వారికి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



మెండోరలో డంపింగ్ యార్డు



డంపింగ్ యార్డు బయటే చెత్త



నిరుపయోగంగా మారిన నెహ్రూనగర్ డంపింగ్ యార్డు

చెత్తను కల్చేస్తున్న సిబ్బంది..

ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోయి డంపింగ్ యార్డు పక్కనో వెనకాలో డంప్ చేస్తున్నారు. తడిపొడి చెత్తను వేరు చేయకుండా కల్చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో రోడ్ల వెంట ఊరికి దగ్గరగా శ్మశాన వాటిక దగ్గర చెత్తను వేసి కాల్చి వేయడంతో వాసన, పొగతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఆలోచనతో ఈ పథకం ప్రవేశపెట్టింది. కానీ ఈ పథకం పూర్తి స్థాయిలో విఫలం అవ్వడానికి కారణం గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది కొరత సిబ్బంది తక్కువగా ఉండడంతో పంచాయతీ కారవ్యదర్శులపై పనిభారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలా చోట్ల నీటి వసతి లేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారుల చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా చేరుకుంటుంది.

నిరుపయోగ డంపింగ్ యార్డులను వినియోగంలోకి తేవాలి

● ముస్కు సంతోష్, వెల్కటూర్


గత ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా ఉన్నాయి. కొన్ని చోట్ల డంపింగ్ యార్డులో యువత చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని చెత్తను సేకరించిన తర్వాత తడి, పొడి చెత్తను వేరు చేస్తే రైతులకు సేంద్రియ ఎరువు ఎంతో ఉపయోగపడుతుంది.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడి కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. నగరంలోని గంగాస్థాన్ ఫేస్-2లో గల ఉత్తర తిరుపతి క్షేత్రంలో శనివారం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీనివాసుని కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా అర్చక స్వాములు కల్యాణంలోని ముఖ్య ఘట్టాలైన పాద ప్రక్షాళణం, మదుపర్కం, పట్టు వస్త్రాల సమర్పణ, జీలకర్ర బెల్లం, కన్యదానం, మాంగళ్య సూత్రధారణ, తలంబ్రాలు, మాలాపరివర్తన, బ్రహ్మముడి తంతును శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు భజనలు చేస్తుండగా అర్చకులు మాలాపరివర్తన తంతును నృత్యాలు చేస్తూ సందడిగా కార్యక్రమం జరిపారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు ఆలయ మాడవీధుల గుండా రథంపై ఊరేగారు. రథానికి ముందు భక్తులు మంగళ హారతులతో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు భజనలు, కీర్తనలు, నృత్యాలు చేస్తూ స్వామికి ఎదురుగా నీరాజనాలు పలికారు. ఆలయం చుట్టూ రథంపై మూడు సార్లు ప్రదర్శన చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నప్రసాదంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ట్రస్టీ సంపత్‌కుమార్, ట్రస్ట్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చక్రస్నానం, ఏకాంత సేవ

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉత్తర తిరుపతి క్షేత్రంలో ఉదయం చక్రస్నానం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. స్వామి వారి ఆయుధమైన చక్రస్వామికి ఆగమశాస్త్రం అనుగుణంగా కోనేరులో చక్రస్నానం నిర్వహిస్తారు. వేదపండితుల వేద మంత్రోచ్చరణలతో స్వామివారికి పంచామృత అభిషేకాలు వివిధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస స్వామికి పుష్ప యాగం, ఏకాంత సేవ కార్యక్రమాలు జరుపనున్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సాలంపాడ్‌లో హోరాహోరీగా కుస్తీ పోటీలు



విజేతకు నగదు అందజేస్తున్న గ్రామ పెద్దలు

బోధన్‌రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలంపాడ్ గ్రామంలో శనివారం కుస్తీపోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు బస్వంత్ రావు పటేల్ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రెండవ రోజు తమ గ్రామంలో కుస్తీపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామ సంప్రదాయం ప్రకారం శనివారం కుస్తీపోటీలు నిర్వహించగా చుట్టు పక్కల గ్రామాల నుంచే కాక మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాల నుండి మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశామన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కోటగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ నీట్ 2025ను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటల్, పరుగు పందెం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని తద్వారా మనసు ప్రశాంతంగా ఉండడంతో పాటు శరీరం ధృడంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ సునీల్ రాథోడ్, కోర్సు ఇన్‌చార్జి గంగారాం, రమేష్ నాయుడు, రజిని, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలు గడిచినా జీతాలు ఇవ్వరా..!?

● పంచాయతీ కార్మికుల ఆవేదన

ఇందల్వాయి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్న పంచాయతీ కార్మికులకు జనవరి, ఫిబ్రవరి నుంచి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ భారం ఎక్కువై ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో నెలకొన్న మురికి కాలువలు, డ్రైనేజీలు, చెత్తా చెదారం తీసివేస్తున్నామని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మూడు నెలల జీతం ఇవ్వాలని పంచాయతీ కార్మికులు కోరుతున్నారు. పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి. ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకు రూ.20వేలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు కోరుతున్నారు.



ఇందల్‌వాయి ఎంపీడీవో కార్యాలయం

నెల నెలా జీతం ఇవ్వాలి

● కె.రాజేష్, పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్టే ప్రతినెలా జీతం ఇవ్వాలి. మూడు నెలలు జీతాలు ఇవ్వకపోతే మా బతుకులు ఏంకావాలి. చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నాం. అధికారులు స్పందించాలి.

కార్మికులను చిన్నచూపు చూస్తున్నారు

● అశోక్, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు



పంచాయతీ కార్మికులను చిన్న చూపు చూస్తున్నారు. గ్రామాల్లో మురికి వాడలో పనిచేస్తూ వెట్టిచాకిరి చేస్తున్నాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి. వెంటనే జీతాలు విడుదల చేయాలి.

సిద్ధరామేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


సిద్ధరామేశ్వర ఆలయంలో పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

భిక్కనూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో బాగంగా మొదటి రోజు ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా ఆలయ అర్చకులు అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుణ్యాహవచనము, మాతృకనాంది, అంకురార్పణము, అఖండదీపారాదణ, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలను వేదబ్రహ్మణుల మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. మధ్యాహ్నం డప్పు వాయిద్యాల నడుమ పల్లకిసేవను శ్రీ సిద్ధగిరి సమాధి వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో
నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

కామారెడ్డిటౌన్,మార్చి 15(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని అన్ని మండలాల్లో నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల,ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీలో స్పీకర్ శ్రీప్రసాద్‌కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంటగలిపారని గతంలో కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యే సంపత్‌ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని తెలిపారు.లోక్‌సభ్ స్పీకర్‌గా తెలంగాణ బిల్లు పాస్‌చేసిన మీరాకుమారి తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వలేదని, నేరెళ్లకు వెళితే అరెస్ట్‌చేశారని తెలిపారు.ఇలాఅనేక రకాలుగాదళితులను మోసం చేశారని దళితులపై బీఆర్ఎస్ పార్టీ వైఖరీని ఎండగడుతూ నిరసనలు తెలుపాలని పిలుపు నిచ్చారు.

కొత్తరేషన్‌కార్డులు అర్హులకు అందిస్తాం

● రాష్ట్ర ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీ

కామారెడ్డిటౌన్,మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీ అన్నారు.శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారిన పడి అప్పులపాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశ మనం కలిగిస్తాయని తెలిపారు. పేదలకు సహాయంగా,అండగా నియోజక వర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలుచేస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసి చూపించామని భరోసా అందిస్తున్నామనితెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి,మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగోజివాడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేసినట్లు మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ తెలిపారు. ఇందులో గ్రామ అధ్యక్షుడు గడ్డం లింగం, మైనారిటీ అధ్యక్షులు షైమూద్, బాలరాజ్, బాలాగౌడ్, బంగారం, హనీఫ్, రవి, దస్తగిరి, షాబుద్దీన్, రాజు, చిన్న రాజు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు:భిక్కనూరు మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యసంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, ఎన్ఆర్ఐ విబాగం జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రామారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం రంగంపేట గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సామల శిలాసాగర్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులను చక్కగా చేపట్టాలని పలు సలహాలు సూచనలు పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

జీవాలకు మేతగా మారుతున్న వరిపంట


జీవాలకు మేతగా మారిన వరిపంట

పెద్దకొడప్‌గల్,మార్చి15(ఆంధ్రజ్యోతి): రోజు రోజుకు ఎండ ల తీవ్రత అధికంగా కావడంతో భూగర్భ జలాలు అంతకంతకు అ డుగంటుతున్నాయి. దీంతో వారం రోజుల కింద నీరు బోరుబావులు నీటిని పోయలేక ఇంకిపోయి. మరో నెల రోజుల్లో పంట చేతికి వస్తుం దన్న ఆశతో రైతన్నలు ఉండగా బోరుబావులు ఎత్తిపోవడంతో కండ్లముందే పంట ఎండిపోతుంది. దీంతో ఆరుగాలం కష్టించిన పంట ఎండిపోతుం డటంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. రైతన్నలు వ్యవసాయ బోరుబావుల దగ్గర పంట సాగు చే సే సమయంలో బోరుబావులల నీరు ఉండటంతో వరి, జొన్న, మొక్క జొన్న లాంటి పంటలను సాగుచేశారు. ప్రస్తుతం బోరుబావులలో నీరు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నాయి, దీంతో పంట చేతికి వస్తుందన్న నమ్మకం లేకపోవడంతో రైతన్నలు జీవాలకు పంటలను మేతగా మేపిస్తున్నారు. దీంతో ఎండిన పంటలను రైతులను పశువులకు, జీవాలకు మేతగా అందిస్తున్నారు.

కంప్యూటర్ ఆధారిత కార్యక్రమం ప్రారంభించిన డీఈవో


కల్యాణి గ్రామంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రారంభిస్తున్న డీఈవో

ఎల్లారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలం కళ్యాణి ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు సంబంధించిన మూడు, నాలుగు, ఐదు తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్‌స్లో లెర్నర్స్ విద్యార్థుల మేధాశక్తిని పెంచడానికి కంప్యూ టర్ ఆధారిత కార్యక్రమంను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ప్రారంభించారు. మండల విద్యాధికారి వెంకటేశం, సెక్టర్ ఆఫీసర్ వేణు శర్మ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కే. సంగ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

రామారెడ్డి:రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యా ర్థులకు శనివారం కృత్రిమ మేధా (ఏఐ)ఆధారంగా బోధనకై కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంఈవో నిట్టూరి ఆనంద్ రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చదువు పట్ల క్రీడల పట్ల పరీక్షల పట్ల పలు సలహాలు, సూచనలు, అవగాహనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వై. ఆనంద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.గోపాల్ రావు, పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంతో పాటుబస్వన్నపల్లి గ్రామా లలో శనివారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత కార్యక్రమం ప్రారంభించినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలి పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌సీపీసీఎల్ ఇంటిలిజెంట్‌కు సంబంధించిన మూడు,నాలుగు,ఐదో తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ స్లోర్నర్స్ విద్యార్థుల మేధాశక్తిని పెంచడానికి కంప్యూటర్ ఆధారిత సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, విజయలక్ష్మీ, వసం త, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని ప్రాథమిక పాఠశాల చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో అలాగే ప్రాథమిక పాఠశాల కనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్కల్ పాఠశాలలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు సంబంధించిన మూడు నాలుగు ఐదు తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ (ఎఫ్ఎల్ఎన్)స్లో లెర్నర్స్ విద్యార్థుల మేధాశక్తిని పెంచడానికి మండల విద్యాశాఖ అధికారి రామస్వామి కంప్యూటర్ ఆధారిత ల్యాబ్‌లనుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంగారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య , ఆశా జ్యోతి, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం మహబూబ్ భాను ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఎ కరడ్‌పల్లి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరడ్ పల్లి పాఠశాలలో కూడా ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం మండలంలో ఈ మూడు ప్రాథమిక పాఠశాలలు (చిట్యాల, కరడ్ పల్లి, మరియు కన్కల్) ఎంపిక చేయడం జరిగింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ బీఆర్ఎస్ నాయకుల ధర్నా

బాన్సువాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీలో సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని సస్పెండ్‌ను వెంటనే ఎత్తివేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం శనివారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు పెన్షన్ పెంచుతామని పెంచిన పెన్షన్ ఇవ్వడంలేదని అసెంబ్లీలో లేవనెత్తగా జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను వెంటనే అమలు చేయాలని వాటిని ప్రశ్నిస్తున్నందుకే సస్పెండ్లు చేస్తున్నారని అలాంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోచి గణేష్, చాకలి మహేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, మౌలా, సద్దాం, గౌస్, సాయిలు, శివసూరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బాన్సువాడలో ప్ల కార్డులతో ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు

తెల్ల కుసుమ పంట సాగుపై రైతన్నల ఆసక్తి

పెద్ద కొడప్‌గల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆరుతడి పంట కింద రైతన్నలు శనగ, జొన్న, మొక్క జొన్న, వేరుశనగ పంటలతో పాటు తెల్లకుసుమ పంటను సాగు చేస్తున్నారు. మండలంలో నల్లరేగడి భూములు అధికంగా ఉండటంతో ఆరుతడి పంటలను సాగు చేస్తారు, ఆరుతడి పంటలకు నీటి సౌకర్యం అవసరం లేకపోవడంతో తెల్లకుసుమ, వేరుశనగ లాంటి పంటలకు ప్రాధాన్యం ఇస్తారు. తెల్ల కుసుమ పంటకు పెట్టుబడి తక్కువ అవసరం ఉండటంతో పాటు, నీటి అవసరం లేకపోవడంతో మండలంలోని రైతులు ఆయా గ్రామాలలో తెల్లకుసుమ పంటను సాగు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ప్రజలు వంటలలో వాడే నూనె వివిధ బ్రాండ్లలో ఆయా కంపెనీల పేరిట వస్తున్న, తెల్ల కుసుమ పంటకు సంబందించిన నూనె బాగుండటంతో ప్రజలు తెల్ల కుసుమ నూనెను వాడుతున్నారు. దీంతో గ్రామాలలోని రైతులు తెల్లకుసుమలు సాగు చేసి గానుగ ద్వారా తమకు అవసర మైన నూనెను వాడుకోవడంతో పాటు ఇతరులకు తెల్లకుసుమలను విక్రయిస్తున్నారు. దీంతో తెల్ల కుసుమ పంటను ఆయా గ్రామాలలో రైతులు విరివిగా పండిస్తున్నారు. ప్రస్తుతం తెల్లకుసుమ పంట చేతికి రావడంతో పంట నూర్పిడి చేసే పనులలో నిమగ్నమయ్యారు.


మండలంలో సాగు చేస్తున్న తెల్ల కుసుమ పంట

కాన్షీరాం చిత్రపటం వద్ద నివాళి

బీబీపేట,మార్చి 15(ఆంధ్రజ్యోతి):బీబీపేట మండల కేంద్రంలో బహుజన సమాజ్‌వాద్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు పరకాల రవి, దళితశక్తి ప్రోగ్రాం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మన్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు ఏకమై అగ్రవర్ణాల రాజకీయ ఆర్థిక పరిస్థితులను తట్టుకునే విధంగా నిలదొక్కుకునే అస్తిత్వమే బహుజన సమాజ్ పార్టీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాతరాములు, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఆసీఫ్, మాజీ ఎంపీటీసీ శివరాజు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ బాలరాజు,కిషన్,హరీష్, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

రామారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో శనివారం నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకు లు, మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దారులను పంపించేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విషయంలో సహకారంలో ముందు వరుసలో ఉంటూ నిరుపేదలకు ఆర్థిక సహాయం లాంటివి, పదోతరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధ మవుతున్న వేళ వారికి తన వంతు సహకారంగా పరీక్ష ప్యాడ్లు బహుమతిగా విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సల్మాన్, నాయకులు రగోతం రెడ్డి, దయానంద్, మద్దికుంట మైసా గౌడ్, సాకలి శ్రీనివా,స్ మండ్ల బలరాం, కెంగార్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట ప్రభుత్వపాఠశాలలో కళాప్రదర్శన

బీబీపేట,మార్చి 15(ఆంధ్రజ్యోతి): బీబీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పోలీసుకళాబృందం కళాప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు షీటీం, మహిళ హక్కును ఎలా ఉపయోగించుకోవాలి, మహిళలు సమాజంలో ఎలా తలెత్తుకుని జీవించాలనే అంశాలపై విద్యార్థులకు ప్రదర్శన ద్వారా వివరించారు. రేపటి భవిష్యత్తు తరాల విద్యార్థులు తప్పకుండా తెలుసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రవీందర్, స్థానిక పోలీసుస్టేషన్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం

లింగంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని పొల్కంపేట, పోతాయిపల్లి, ఐలాపూర్, భవానిపేట ఉన్నతపాఠశాలల్లో శనివారం హెల్పింగ్ బ్రీజ్‌డ్ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్, సత్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పరీక్షల పట్ల భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు.

మార్కండేయ మందిరానికి విరాళం

గాంధారి,మార్చి 15(ఆంధ్రజ్యోతి): గాంధారి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మందిర నిర్మాణానికి రూ.25,116ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తూర్పురాజు అందించారు.ఈ సందర్భంగా గుడినిర్మాణంలో భాగంగా తనవంతుగా పద్మశాలి సంఘం సభ్యులకు మార్కండేయ గుడి నిర్మాణానికి ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మార్కండేయ ఆలయం పూర్తయితే భక్తులకు అందుబాటులో పూజలు అందుకొవచ్చని తెలిపారు. ఇంతమంచి ఆలయ నిర్మాణం చేస్తున్న ఆలయ కమిటిసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

నమూనా ప్రకారమే
ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు

ఎల్లారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి శనివారం ఎల్లారెడ్డి ఎంపీవో ప్రకాష్ కొలతల ప్రకారం మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నమూనా ప్రకారమే ఇంటి నిర్మాణం చేపట్టాలని లబ్దిదారులకు తెలిపారు. ఆయనతో పాటు పంచాయితీ కార్యదర్శి రాజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్‌లో..

నసురుల్లాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని రాములగుట్ట తండాలో శనివారం అధికారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సెక్రటరీ వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంగేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ సాయన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞంలో పాల్గొన్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి


యజ్ఞంలో పాల్గొన్న పాట్నా హైకోర్టు కోర్టు న్యాయమూర్తి అనుపమ

ఎల్లారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనూపమ చక్రవర్తి శనివారం వారి బంధువులు అయినా ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్‌రెడ్డి ఇంట్లో జరిగిన యజ్ఞంలో పాల్గొన్నారు. అంతకుముందు పూజా కార్యక్రమాలలో పాల్గొని వివిధ అభిషేకాలు, అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెతో పాటు నిజామాబాద్ జిల్లా న్యాయాధికారి, ఎల్లారెడ్డి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు ఆమెకు ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఆయనతో పాటు రెవెన్యూ అధికారులు, ఇన్‌చార్జి తహసీల్దార్ చరణ్ సింగ్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, గిర్దావార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ఎల్లారెడ్డి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎర్రమను కొచ్చాకు చెందిన సత్తరి బాలకృష్ణ 28 స్క్రాప్ బిజినెస్ చేసుకుంటూ జీవిస్తూ ఉండేవాడని, బిజినెస్ నడపడానికి గత కొన్ని రోజుల నుంచి బాలకృష్ణ అప్పులు చేయగా అప్పుల భారం అధికమై అప్పులు చెల్లించలేక జీవితంపై విరక్తి చెంది ఎల్లారెడ్డి మండలంలోని రామలింగం బావి వద్ద వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుని తండ్రి కాశీ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతునికి నలుగురు పిల్లలు ఉన్నారని సమాచారం.

ఆర్టీసీ కార్గోద్వారా సీతారాముల కల్యాణ తలంబ్రాలు

కామారెడ్డిటౌన్,మార్చి 15(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈనెల 6న భద్రచలంలో శ్రీసీతారాముల కల్యాణం జరుగుతున్నందున స్వామివారి కళ్యాణంలో వాడిన తలంబ్రాలు, ముత్యాలు ఆర్‌టీసీ కార్గోద్వారా అందించబడునని ఆర్‌టీసీ ఆర్ఎం తెలిపారు. ఆర్‌టీసీ తలంబ్రాలు రూ.151 చెల్లించి బుక్‌చేసుకున్నవారికి మీ ఇంటికే సీతారాముల వారి కల్యాణ తలంబ్రాలు కార్గోసేవా ద్వారా హోండెలివరి ద్వారా అందించబడుతాయని తెలిపారు. పూర్తివివరాలకు కామారెడ్డి డీపో 9154298729, బాన్సువాడ 9154298729 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

గాంధారి,మార్చి 15(ఆంధ్రజ్యోతి): గాంధారి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ గాంధారి పాఠశాలలోప్రపంచదివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం దివ్యాంగుల గుర్తింపు కార్డుల సేవలపై అవగాహన కల్పించడానికి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలను విజయవంతంగా ఉప యోగించుకోవడానికి దివ్యాంగ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ముందు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ టీచర్లు శ్రీనివాస్, పెంటయ్య, విజయ్, సైన్స్ టీచర్లు శంకర్‌గౌడ్, శరణ్యస్థానిక భవిత సెంటర్ నిర్వాహకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రమూడో సభలు విజయవంతం చేయాలి

కామారెడ్డిటౌన్,మార్చి 15(ఆంధ్రజ్యోతి):తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర మూడో సభలు విజయవంతం చేయాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కంజర్ భూమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, దశరథ్, దేవయ్య,మల్లేష్,నర్సయ్య,బాలరాజు,ఈశ్వర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉపగడ్డ రక్షణకు చర్యలు

● పనులకు ఇతర రాష్ట్రాలకు చెందిన డిజైనర్‌లు

దోమకొండ, మార్చి 15(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని గడికోట ముందు ఉన్న ఉపగడ్డ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టనుంది. అందుకు గ్రామ పంచాయతీ ద్వారా ఉపగడ్డ పరిరక్షణకు ఇచ్చిన అనుమతులను ఉన్నాతాధికారులు పరిశీలిస్తున్నారు. ఉపగడ్డ చారిత్రాత్మక వారసత్వం, సంపతను రక్షించేందుకు గడికోట ట్రస్ట్ ముందుకు వచ్చింది. ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, సూపర్ వైజర్ గణేష్ గడికోట వారసులు కామినేని శోభన,అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ఉపగడ్డకు కొత్తందం తీసుకురానున్నారు. గొట్టిముక్కుల గ్రామానికి వెళ్లే దారిలో, పెద్దమ్మ దేవాలయం ముందు ఉన్నటువంటి ఉపగడ్డ మరి కొన్ని రోజుల్లో నూతన ఒరవడికి రానుంది.అందుకు హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి టెకినల్ పర్సన్స్, డిజైనర్‌లు,వర్కర్‌లను తీసుకువచ్చి త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. మరి కొద్ది రోజుల్లో గడికోట ముఖ ద్వారం ఎదురుగా ఉన్నటువంటి ఉపగడ్డ కొత్తరూపంతో చేయనుంది.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పెద్ద కొడప్‌గల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పాఠశాల స్థాయిలో విద్యార్థులు చక్కటి విద్యాభ్యాసం చేస్తే ఉన్నతశిఖరాలు అధిరోహించాలని పెద్ద కొడప్‌గల్ ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కాటేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతు పాఠశాల స్థాయిలో విద్యార్థులు బాగా చదివితే పరీక్షలు చక్కగా రాయగలుగుతారని, దీంతో అటువంటి విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. విద్యను బాగా నేర్చితే సమాజంలో ఆ వ్యక్తికి ఎక్కడ ఉన్న గౌర వం దొరుకుతుందని అభిప్రాయపడ్డారు. ఇక పరీక్షలంటే విద్యార్థులు భయపడకుండ ఆత్మవిశ్వాసంతో బాగా రాయాలని సూచించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 28 మందికి పరీక్షలు రాసేందుకు గాను అవసరమైన పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శంకర్, మంజుల పాల్గొన్నారు.

కొండాపూర్‌లో కుస్తీపోటీలు

లింగంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని కొండాపూర్‌లో శనివారం కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. హోలీ సందర్భంగా గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. కుస్తీపోటీలలో పాల్గొనేందుకు జిల్లాలోని వివిద గ్రామాల నుంచి మల్లయోధులు తరలి వచ్చి కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. చివరి కుస్తీలో గెలుపొందిన వస్తాదులు రెండు తులాల వెండి కడియం బహుమతిగా అందజేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఐకేపీ డీపీఎం సుధాకర్


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రామారెడ్డి,మార్చి 15(ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న మహిళా సంక్షేమ పథ కాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని కామారెడ్డి ఐకెపి డిపిఎం సుధాకర్ పేర్కొన్నా రు. రామారెడ్డి రైతు వేదిక కార్యాలయంలో శనివారం ఐకెపి మండల సమాఖ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు సంక్షేమ పథకాలను చదివినం చేసుకొని లబ్ధి పొందాలి అన్నారు. ఎలాంటి విభేదాలు తలెత్తకుండా కలిసి ఉంటేనే ముందంజలో ఉంటారని పలు సలహాలు సూచనలు పద్ధతుల ను వివరించారు. అనంతరం గ్రామ, మండల సమైక్య ఎన్నికల విధానం కార్యక్రమసెకండ్ బై లా గురించి అందరికీ పూర్తిగా అవగాహన కల్పిం చారు. ఈ సమావేశములో ఐకెపి ఎపిఎం ప్రసన్న కుమార్, డీజీఎం రాము, సీసీలు దుర్గదాస్, శ్రీనివాస్, భూమాగౌడ్, అకౌంటెంట్ అనీల, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో ఎలెక్షన్ ఆఫీసర్ మనోహర్, ఓటీ సభ్యులుగా, అధ్యక్షులు భాగ్య, కార్యదర్శి బాల్ లక్ష్మి, కోశాధికారిగా రజినీ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
దర్శన్	కింగ్‌స్టన్
ప్రియా 70	రిటర్న్ ఆఫ్ దా డ్రాగన్
ప్రియా 35	చావా

బాన్సువాడ	
మహేశ్వరి	మజాకా
వెంకటేశ్వర	దిల్‌రూబా

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

